ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మహారాష్ట్రలో 3 వేల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

2. విదేశాంగ విధానంలో జాతీయ ప్రయోజనాలే ప్రధానమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు.

3. 2026 భారత అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఈ నెల 20 నుండి 28 వరకు గోవాలో జరుగుతుంది.

4. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది రేపు సాయంత్రానికి తుఫానుగా బలపడుతుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

PM - JANJATIYA GAURAV DIWAS

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మహారాష్ట్రలోని గడ్చిరోలిలో జరిగే జనజాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొంటారు. ఈ కార్యక్రమం ధర్తి ఆబా భగవాన్ బిర్సా ముండా 151వ జయంతిని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రధాన మంత్రి సుమారు 3 వేల కోట్ల రూపాయల విలువైన 246 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన సముదాయాల విద్య, ఆరోగ్య సంరక్షణ, జీవనోపాధి, మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. గిరిజన విద్యార్థుల కోసం 38 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 100 బహుళ ప్రయోజన కేంద్రాలతో సహా 173 ప్రాజెక్టులను మోదీ

ప్రారంభిస్తారు. ప్రధాన మంత్రి 19 కొత్త ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు, 12 గిరిజన బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రాలకు శంకుస్థాపన చేస్తారు. అలాగే, గిరిజన సంస్కృతి, వారసత్వాన్ని పరిరక్షించే లక్ష్యంతో అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో గిరిజన పరిశోధనా సంస్థ భవనాన్ని, మిజోరంలో రోపుయిలియాని గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియమ్‌ను మోదీ ప్రారంభిస్తారు.

NSD

JAISHANKAR- SUMMIT

విదేశాంగ విధానంలో జాతీయ ప్రయోజనాలే ప్రధానమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. న్యూఢిల్లీలో నిన్న ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి... తీవ్రమైన పోటీ, మారుతున్న ప్రపంచ సమీకరణలు, బలహీనపడుతున్న అంతర్జాతీయ నిబంధనల వంటి సవాళ్లను ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటోందని అన్నారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మిగిలిన కొన్ని అంశాలు త్వరలోనే పరిష్కారమవుతాయని జైశంకర్ వెల్లడించారు.

బైట్ .. జైశంకర్, కేంద్ర మంత్రి

NSD

AMIT SHAH - PUNE

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మహారాష్ట్రలోని పుణె జిల్లా తలేగావ్ దభాడేలో జరిగే కార్యక్రమంలో NHEC మల్టీ-స్టేట్ కోఆపరేటివ్ సొసైటీకి భూమిపూజ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా, అమిత్ షా సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ పశ్చిమ ప్రాంతీయ కార్యాలయాన్ని కూడా ప్రారంభిస్తారు. పుణెలో భారత్ ట్యాక్సీ సేవలను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా NHEC, IDMC లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం కూడా కుదురుతుంది. సహకార సంస్థలను బలోపేతం చేయడానికి, ప్రోత్సహించడానికి, కొత్త ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుంది.

ఈ కార్యక్రమంలో కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు సునేత్రా పవార్, ఏక్‌నాథ్ షిండే, ఇతర ప్రముఖులు పాల్గొంటారు.

NSD

CHOUHAN - ODISHA

ప్రధాన్ మంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన కింద ఒడిశాలోని పేద కుటుంబాల కోసం ఐదు లక్షల పక్కా ఇళ్లను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. అర్హులైన కుటుంబాలన్నింటికీ విడతలవారీగా పక్కా ఇళ్లు అందజేస్తామని, ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సబ్సిడీ కల్పిస్తాయని ఆయన తెలిపారు.

NSD

INDIA- NEPAL TRAIN SERVICE

నేపాల్‌లోని జనక్‌పూర్ ధామ్, అయోధ్య మధ్య కొత్తగా రైల్వే సర్వీసును ప్రారంభించడానికి భారతీయ రైల్వే ఆమోదం తెలిపింది. ఈ రైల్వే సర్వీసు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు ముఖ్యమైన పట్టణాలు, నగరాల మీదుగా జనక్‌పూర్ ధామ్‌ను అయోధ్య కంటోన్మెంట్ తో అనుసంధానిస్తుంది. ఈ రైలు సుమారు 604 కిలో మీటర్ల దూరం ప్రయాణిస్తుంది. వారానికి ఒకసారి నడుస్తుంది. జనక్‌పూర్ ధామ్‌లో శనివారం నాడు, అయోధ్య కంటోన్మెంట్ లో సోమవారం నాడు ఈ రైలు ప్రయాణం ప్రారంభమవుతుంది.

NSD

IFFI - INDIAN PANORAMA

ఈ నెల 20 నుండి 28 వరకు గోవాలో జరుగనున్న 2026 భారత అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ 57వ ఎడిషన్‌లోని 'ఇండియన్ పానోరమా' విభాగంలో, సమకాలీన భారతీయ చలనచిత్ర వైవిధ్యాన్ని చాటిచెప్పేలా వివిధ భాషలు, జోనర్లకు చెందిన 25 ఫీచర్ ఫిల్మ్‌లు, 20 నాన్-ఫీచర్ ఫిల్మ్‌లను ప్రదర్శిస్తారు. 404 ఎంట్రీల నుండి ఫీచర్ ఫిల్మ్స్, 358 సబ్మిషన్ల నుండి నాన్-ఫీచర్ ఫిల్మ్స్ ఎంపిక చేశారు. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన 'ధురంధర్' ఓపెనింగ్ ఫీచర్ ఫిల్మ్‌గా

ఎంపిక కాగా, లీనా యాదవ్ దర్శకత్వం వహించిన 'బికమింగ్' ఓపెనింగ్ నాన్-ఫీచర్ ఫిల్మ్‌గా నిలిచింది. ఈ ఎంపికలో హిందీ, మలయాళం, తమిళం, బెంగాలీ, మరాఠీ, కన్నడ, తెలుగు, అస్సామీ, లడఖీ, తుళు, నిషి వంటి పలు భాషల సినిమాలు ఉన్నాయి.

NSD

IITF- HEALTH PAVILION

వ్యాధుల నిర్మూలనకు ఆరోగ్యకరమైన జీవనశైలి అత్యంత ప్రధానమని నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ ఎం. శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. న్యూఢిల్లీలో 45వ ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ ను ఆయన ప్రారంభించారు. వ్యాధుల ముందస్తు గుర్తింపు, వాటి నిర్మూలనలో చాలా ఉపకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. వ్యాధుల నివారణలో ప్రజా చైతన్యం, సరైన సమయంలో వైద్య సహాయం పొందడం ముఖ్యమైనవని ఆయన అన్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరోగ్య పెవిలియన్ ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

NSD

IMD – WEATHER

ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది రేపు సాయంత్రానికి తుఫానుగా బలపడుతుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావంతో రేపు అండమాన్ నికోబార్ దీవులలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ప్రస్తుతం సముద్రంలో ఉన్న మత్స్యకారులు వెంటనే తీరానికి తిరిగి రావాలని IMD సూచించింది. ఈరోజు రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

BHUPENDER - DELHI POLLUTION

దేశ రాజధాని ఢిల్లీ-పరిధి లోని రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా సమన్వయంతో కాలుష్య నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలని కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్

యాదవ్ ఆదేశించారు. రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య నివారణపై నిన్న మంత్రి సమీక్ష నిర్వహించారు. కేవలం ప్రణాళికలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలోని పలు నగరాల్లో పర్యవేక్షణ కోసం కార్యదర్శి స్థాయి అధికారులను నియమించి, వారానికి ఒకసారి నివేదిక అందించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్ పర్యావరణ మంత్రులు ఈ సమావేశంలో వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

NSD

PREZ- U- 19 VICTORY

పురుషుల అండర్-19 ఆసియా కప్ గెలుచుకున్న టీమ్ ఇండియాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభినందించారు. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ అంతటా అసాధారణ నైపుణ్యం, సంకల్పం, సంయమనాన్ని ప్రదర్శించిన యువ ఛాంపియన్‌లను రాష్ట్రపతి కొనియాడారు. అలాగే యువ విజేతలు భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

వారి విజయం ఎంతో మంది యువకులకు స్ఫూర్తినిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అలాగే భవిష్యత్తులోనూ వారు విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

మైదానంలో వారు ప్రదర్శించిన సంకల్పం, దృఢ నిశ్చయం, అద్భుతమైన క్రీడాస్ఫూర్తి భారతదేశ క్రికెట్ కు ఒక మాస్టర్‌క్లాస్ లాంటిదని హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

NSD

SHUKLA MP-I 15.11.2026

PM - JANJATIYA GAURAV DIWAS

Prime Minister Narendra Modi will participate in the Janjatiya Gaurav Diwas programme in Gadchiroli, Maharashtra today via video conferencing.

The Programme marks the 151st Birth Anniversary of Dharti Aaba Bhagwan Birsa Munda. He will also address the gathering on the occasion.

During the programme, the Prime Minister will inaugurate and lay the foundation stone of 246 development projects worth around three thousand crore rupees. These projects are aimed at strengthening education, healthcare, livelihoods and community infrastructure for tribal communities across the country.

Besides, Mr Modi will also inaugurate 173 projects, including 38 Eklavya Model Residential Schools (EMRS) for tribal students and 100 Multi-Purpose Centres. These projects come under the Pradhan Mantri Janjati Adivasi Nyaya Maha Abhiyan (PM-JANMAN), which will serve as hubs for service delivery and community activities. The Prime Minister will lay the foundation stone of 19 new Eklavya Model Residential Schools and 12 Tribal Multipurpose Marketing Centres (TMMCs). He will also inaugurate various other projects under PM-JANMAN and the Dharti Aaba Janjatiya Gram Utkarsh Abhiyan (DAJGUA). In addition, the Prime Minister will also lay the foundation stone for 42 other projects under PM-JANMAN and DAJGUA.

Mr Modi will also inaugurate Tribal Research Institute (TRI) building at Itanagar, Arunachal Pradesh and Ropuiliani Tribal Freedom Fighter Museum in Mizoram, aimed at preserving tribal culture and heritage.

The programme will mark the culmination of Janjatiya Gaurav Pakhwada, being observed across the country from 1st to 15th of this month.

CB/ARZOO/ANAND/0350

SHUKLA MP-I 15.11.2026

AMIT SHAH - PUNE

Union Home and Cooperation Minister Amit Shah will perform Bhoomi Pujan of NHEC Multi-State Cooperative Society at a programme to be held in Talegaon Dabhade, at Pune district in Maharashtra today. On the occasion, Mr Shah will also inaugurate the Western Regional Office of the Central Registrar of Cooperative Societies (CRCS) and launch Bharat Taxi services for Pune. During the programme, share certificates will also be presented to four Bharat Taxi Sarathis, underscoring the principles of

member participation and ownership that lie at the heart of the cooperative model. On this occasion, a Letter of Intent (LoI) will also be exchanged between NHEC and IDMC Limited. This initiative is expected to promote institutional collaboration and open up new opportunities in the cooperative sector. The programme in Pune represents a significant initiative towards strengthening cooperative institutions, promoting cooperative-based entrepreneurship and expanding new economic activities.

Union Minister of State for Cooperation Murlidhar Mohol, Deputy Chief Minister of Maharashtra Sunetra Pawar, Deputy Chief Minister Eknath Shinde and other dignitaries will be present at the event.

CB/ARZOO/ANAND/0423

SJA NP-I 14.11.2026

PREZ- U- 19 VICTORY

President Droupadi Murmu today congratulated Team India on winning the Men's Under-19 Asia Cup. In a social media post, the President lauded the young champions for displaying exceptional skill, determination, and composure throughout the closely contested final match. She also extended best wishes to the young champions for continued success.

<><>RAJNEESH/ ARZOO/2132HRS

BISHAL EP-I 14.11.2026

PM- U-19 VICTORY

Prime Minister Narendra Modi today congratulated the young cricketers for winning the Men’s U-19 Asia Cup 2026. In a social media post, Mr Modi lauded their performance and said that today its an outstanding day for Indian cricket. He said that their success will inspire several youngsters. The Prime Minister extended best wishes to the team for their endeavours ahead.

<><>ARZOO/2004HRS

BISHAL EP-I 14.11.2026

HM-U-19 VICTORY

Union Home Minister Amit Shah congratulated the young cricketers today on winning the Men's Under-19 Asia Cup 2026. In a social media post, Mr Shah said that the determination, firm resolve, and excellent sportsmanship they demonstrated on the pitch were a masterclass in India's cricketing excellence. He added that this performance will inspire other budding cricketers to also join the ranks of winners.

<><>ANURAG/ARZOO/2033HRS

SHUKLA MP-I ` 15.11.2026

IFFI - INDIAN PANORAMA

The 57th International Film Festival of India (IFFI) 2026, to be held in Goa from 20th to 28th of this month, will feature a special showcase of 21 films from BRICS countries under the section 'Films from BRICS'. The Indian Panorama section of the 57th International Film Festival of India (IFFI) 2026 will showcase 25 feature films and 20 non-feature films, highlighting the diversity of contemporary Indian cinema across languages and genres. The feature films have been selected from 404 entries, while the non-feature films were chosen from 358 submissions. 'Dhurandhar', directed by Aditya Dhar, has been selected as the opening feature film, while 'Becoming', directed by Leena Yadav, will be the opening non-feature film. The selection includes films in several languages, including Hindi, Malayalam, Tamil, Bengali, Marathi, Kannada, Telugu, Assamese, Ladakhi, Tulu and Nyishi.

CB/VISHNU/0415

SHUKLA MP-I 15.11.2026

IMD - WEATHER

A well-marked low-pressure area has formed over the southeast Bay of Bengal and is expected to intensify into a cyclonic storm by tomorrow evening. India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Andaman and Nicobar Islands tomorrow. Wind speeds reaching up to 60 km per hour are expected over the Andaman Sea, Andaman and Nicobar Islands, and large parts of Bay of Bengal. Winds are projected to

strengthen up to 80 km per hour over the central Bay of Bengal starting Tuesday. The IMD has advises fishermen currently out at sea to return to the coast immediately. It has also warned against venturing into the Andaman Sea and affected areas of the Bay of Bengal tomorrow.

Met Department has also forecast that thunderstorms accompanied with lightning and gusty winds are likely to prevail over Rajasthan and Uttarakhand today. The Weather Agency has said that a western disturbance is likely to cause light or moderate rainfall or snowfall over Western Himalayan Region and light rainfall over plains of Northwest India today. Dense Fog is very likely at isolated places over West Uttar Pradesh today.

NET/0508

BISHAL CHOUHAN - ODISHA **EP-1** **14/11/2026**

Union Minister for Rural Development Shivraj Singh Chouhan today announced five lakh pucca houses for poor families in Odisha under the Pradhan Mantri Awas Yojana-Gramin. Mr Chouhan announced this while addressing a state-level program of the scheme in Balangir in the presence of Chief Minister Mohan Charan Majhi.

The Union Minister said that a fresh and proper survey had now been completed and no poor family would be left living in a kutcha house. He said, all eligible families would receive pucca houses in a phased manner. He also announced that the Centre and the state government would jointly provide subsidies for installing solar panels on houses. He said, this would help beneficiaries bring their electricity bills down to zero and earn additional income by selling surplus electricity.

He appreciated Odisha for achieving the target of 27 lakh Lakhpati

<><> Anand 2002 Hrs

JAISHANKAR- SUMMIT

External Affairs Minister Dr S Jaishankar today said that India's national interest will remain the guiding compass in dealing with international developments including the situations in Ukraine and the Gulf region. He stated this while speaking at a summit organised by a private media house in New Delhi. He said that the world is navigating through challenging geopolitical circumstances, marked by increasing competition, shifting global power equations and weakening international rules. The Minister added that major wars and conflicts, including the continuing tensions in West Asia have created serious challenges for global stability.

Byte - Dr S Jaishankar

The External Affairs Minister noted that energy scenario in the world has significantly changed. He said that a combination of energy, tech, military capabilities and political atmosphere have led to a much greater propensity to take risks. Talking about the India-US trade deal, Dr Jaishankar said that the deal is expected to be closed soon with the resolvement of some remaining issues. He added that the aim is to have a trade deal which is mutually beneficial and balanced

IITF- HEALTH PAVILION

The Ministry of Health and Family Welfare's dedicated Health Pavilion at the 45th India International Trade Fair (IITF) 2026 in New Delhi is showcasing its flagship health programmes and public healthcare initiatives. The theme of this year's Health Pavilion is Yuva Bharat, Swasth Bharat, highlights preventive healthcare, healthy lifestyles and youth participation in building a healthier nation. The Pavilion was inaugurated by NITI Aayog Member, Dr M Srinivas, in the presence of Health Secretary, Punya Salila Srivastava.

Addressing the gathering, Dr. Srinivas emphasised on preventive healthcare and healthy lifestyle choices to address rising burden of Non-Communicable Diseases (NCDs) and lifestyle-related health conditions. He also highlighted the importance of public awareness, early detection and timely medical intervention in preventing and managing NCDs. Outlining the benefits of Health Pavilion, Dr. Srinivas said that it offers a valuable opportunity for citizens to learn about common health risks, understand preventive measures and familiarise themselves with various Government healthcare programmes and services. He also encouraged visitors to

actively participate in the Pavilion's activities and use the opportunity to enhance their understanding of health and well-being.

BHUPENDER - DELHI POLLUTION

Union Minister for Environment, Forest and Climate Change, Bhupender Yadav, today chaired a review meeting to assess measures undertaken by Delhi, Haryana, Uttar Pradesh and Rajasthan for mitigation of air pollution in Delhi-NCR. During the meeting, the Minister directed all agencies to move beyond planning and ensure rigorous, time-bound and coordinated enforcement on the ground. Emphasising that air pollution does not recognise State boundaries, he called for coordinated implementation of matching pollution control measures across NCR. Mr Yadav also stressed real-time monitoring through Integrated Command and Control Centres and direct accountability of field officers for violations. Furthermore, State Governments were directed to nominate Secretary level officials for 7 cities in Haryana, 4 cities in UP and 4 cities in Rajasthan for making them responsible for implementation of pollution control measures through field visits and report to CAQM on weekly basis.

INDIA- NEPAL TRAIN SERVICE

Indian Railways has approved the introduction of a new weekly train service between Janakpur Dham in Nepal and Ayodhya. This weekly service will connect Janakpur Dham with Ayodhya Cantt., passing through several important towns and cities in Bihar and Uttar Pradesh. It will cover a distance of nearly 604 kilometres. Ministry of Railways said that the train service will operate once a week, with its originating days being Saturday from Janakpur Dham and Monday from Ayodhya Cantt. The train will have commercial stoppages at Jaynagar, Madhubani, Shisho, Sitamarhi, Raxaul, Narkatiaganj, Gorakhpur, Basti, Mankapur and Ayodhya Dham, besides its terminal stations.